Read India

An Imprint of Pratham Books

# అమ్మా! త్వరపడు!



రుక్మిణి బెనర్జి

శీతల్ థాప

Original Story (*Hindi*) Maa! Jaldi Karo
by Rukmini Banerji
© Pratham Books 2004
Second Telugu Edition: 2009

Illustrations: Sheetal Thapa
Telugu Translation: P. Santha Devi

ISBN: 81-8263-552-7

Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th 'C' Main, 6th 'B' Cross,
OMBR Layout, Banaswadi, Bangalore 560 043
✆ 080-25429726 / 27 / 28

Regional Offices:
Mumbai ✆ 022-65162526,
New Delhi ✆ 011-65684113

Typesetting and Layout by: Trimiti Services

Printed by Pentaplus Printers Pvt. Ltd., Banglaore

Published by PRATHAM BOOKS
www.prathambooks.org

The development of this book was sponsored by
Dubai Creek Round Table, Dubai, U.A.E.

Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc

# అమ్మా! త్వరపడు!

రచన
రుక్మిణి బెనర్జి

చిత్రములు
శీతల్ థాప

అనువాదం
పి. శాంతాదే

నేను ప్రొద్దున్నేలేచాను
కళ్ళు నులుపుకున్నాను.
అమ్మ కనిపించలేదు.
"అమ్మా!అమ్మా! త్వరగారా!"



అమ్మ పనిలో ఉంది
“గుడ్ మార్నింగ్! లే!లేచి ముఖం కడుక్కో.”



నేను చేతులు,ముఖం కడుక్కున్నాను.

త్వరగా స్నానం చేసాను.

నాకు త్వరగా వెళ్ళాలని ఉంది.

“అమ్మా! త్వరపడు.”



“ఆఁ!వస్తున్నా! నేనింకా పాలుకాచాలి.
అది అయ్యాక వస్తాను” అంది అమ్మ.



నేను తల దువ్వుకొన్నాను.
షర్టు గుండీలు పెట్టుకున్నాను.
ఇప్పుడు నేనుతయారు!
"అమ్మా! త్వరగాచేయి!"



అమ్మ అక్కకు బట్టలిస్తుంది.
అక్కకు తయారుకావడానికి సహాయం చేస్తుంది.
బోల్డంత పని. కాని నాకుమాత్రం తొందర.



“అమ్మా, నాకు ఆలస్యమౌంతోంది”.

నేనుస్కూలుబ్యాగు, నీళ్ళబాటిలు తీసుకున్నాను.

చెప్పులు వేసుకున్నాను.

“పద మనంపోదాం! అమ్మా! త్వరగా.”



“ఆఁ! వస్తున్నా,
అక్కయ్య తల దువ్వనీ,
నాకు ఐదు నిఁషాలు పడుతుంది.
ఆతర్వాత మనం వెళ్దాం.”



నాకు ఇప్పుడే వెళ్ళాలని ఉంది.మరింకా
లేచి ఉండబుద్ధి కావడం లేదు.
ఏడ్వాలనిపిస్తుంది. అక్క స్కూలుకి వెళ్ళిపోయింది.
నేను ఇంకా ఇక్కడే ఉన్నాను.



“అయిపోయింది. నీళ్ళు మాత్రమే పట్టాలి.”
అమ్మకు ఎప్పుడు ఏదో ఒకపని ఉండనే ఉంటుంది.
“అమ్మా! త్వరగా రా, అమ్మా !”



“నేనువెళ్తున్నా, నువ్వు వచ్చేయి మరి.”
నేను అమ్మ చేయి పట్టుకుని లాగాను.
“అరే ఉండరా ! లైట్లన్నీ ఆర్పేయాలి.”



చివరికి మేము ఇంట్లోనుంచి బయటపడ్డాం.
అమ్మ తలుపుకు తాళం వేసింది.
“నారాజా, నీకెందుకురా అంతతొందర!”
అని అమ్మ అడిగింది. అమ్మ నన్ను
‘నారాజా’ అంటే నాకెంతో బాగుంటుంది.
అమ్మ ఇప్పుడు నాతో నడుస్తోంది.
నాకెంత ఇష్టమో!


बाल-

అప్పుడప్పుడు పిల్లలు స్వగతంగా ఒక సంఘటన గురించి వర్ణిస్తూ మాట్లాడకోవడం ంటూనే ఉంటాం. ఎంత వరంగా ఉంటుందో కదా ఈవర్ణన! "అమ్మా! త్వరపడు" అలాంటి ఒక చక్కటివర్ణన.

## ఇదే క్రమణిక లో మరొకటి

నాబ్యాట్ ఎక్కడుంది?

అనేక భారతీయ భాషలలో ప్రచురితమయి, ఉత్తేజింప చేసే అద్భుతమైన కథలకోసం దర్శించండి www.prathambooks.org

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తఁళం, తెలుగు, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, పంజాబి, ఉర్ధూ మరియు ఒరియా భాషలలో లభ్యమవుతాయి.

PRATHAM BOOKS

అతి తక్కువ ధరలలో అత్యంత  లువైన బాలల సాహిత్యాన్ని, భారతీయ భాషలలో అందించే స్వలాభాపేక్ష లేని ప్రచురణ సంస్థ ప్రథమ్ బుక్స్.

ISBN 81-8263-552-7
9788182635524

Age Group: 3-6 years
Amma! Twaraga Ra! (Telugu)
MRP Rs. 20.00